## క్లుప్తంగా

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 18న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీజీ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. టీఎన్జీవోస్ కాలనీ, ఏకలవ్య కాలనీ, ఆర్చీ కాలనీ, రామన్ హైస్కూల్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, కమ్మరివాడ, లష్కర్ బజార్ ప్రాంతాల్లో ఉదయం 9.30 నుంచి 10.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### రేపు మెగా జాబ్‌మేళా



కేయూ క్యాంపస్: యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈనెల 19న నిర్వహించనున్న మెగా జాబ్‌మేళా వాల్‌పోస్టర్లను కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, అధ్యాపకులు కళాశాలలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాలో అనేక కంపెనీలు పాల్గొననున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రెహమాన్, కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ జితేందర్, ఫిజిక్స్ విభాగం అధిపతి డాక్టర్ వరలక్ష్మి, నిర్మాణ్ సంస్థ ప్రతినిధి సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

### విగ్రహ ఘటన బాధాకరం

కాజీపేట రూరల్: తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రం వద్ద అలిపిరి పాదాల చెంత మలమూత్రాలు, మద్యం బాటిళ్ల మధ్య మహావిష్ణువు విగ్రహం పడిపోయిన ఘటన బాధాకరమని కాజీపేట రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంత జరిగినా అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

### చీఫ్ విజిలెన్స్ అధికారికి సన్మానం



హన్మకొండ: టీజీ ఎన్పీడీసీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బోనాల కిషన్‌ను టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ.జాన్సన్, నాయకులు బుధవారం కలిశారు. ఇటీవల స్వీకరించిన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్‌వీకేఎస్ ఎన్పీడీసీఎల్ కంపెనీ శాఖ కార్యదర్శి బండారి ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గరిగె నరేంద్ర పాల్, నాయకులు సీహెచ్.రాంరెడ్డి, చీకట్ల మొగిలి, పగడాల కోటేశ్వర్, ఎంఏ.మోహిసిన్, బండి రంజిత్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

### పెరియార్ జీవితం ఆదర్శం



కేయూ క్యాంపస్: సమాజంలో శాస్త్రీయ దృక్పథం, కుల నిర్మూలన, స్త్రీ, పురుష సమానత్వం, స్వాభిమానం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు పెరియార్ రామస్వామిని స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు సూచించారు. కేయూలోని పొలిటికల్ సైన్స్ విభాగంలో ఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెరియార్ జయంతి వేడుకల్లో ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చార్వాక, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్, అధ్యాపకులు వెంకటయ్య, చిలువేరు రాజ్‌కుమార్, మామిడి లింగయ్య, చిర్ర రాజు, ఎస్ఎస్ఎఫ్ బాధ్యులు చక్రధర్, కుమ్మరి రమేష్, అనిల్ పాల్గొన్నారు.

### బాధ్యతగా వ్యవహరించాలి



హన్మకొండ కల్చరల్: మందుల దుష్ప్రభావం, డ్రగ్ రియాక్షన్స్ వంటివి జరిగినప్పుడు రోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడంలో ఫార్మసిస్టుల బాధ్యతగా వ్యవహరించాలని అజరా ఆస్పత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ బండారు సత్యకిరణ్ సూచించారు. హనుమకొండ రాంనగర్‌లోని వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో 5వ నేషనల్ ఫార్మాకో విజిలెన్స్ వారోత్సవాలు బుధవారం జరిగాయి. హెచ్ఓడీ డాక్టర్ బీఎస్ శరవణభవ అధ్యక్షతన 'యువర్ సేఫ్టీ జస్ట్ ఏ క్లిక్ అవే' అనే అంశంపై జరిగిన సదస్సులో ముఖ్యఅతిథులుగా కాకతీయ వైద్య కళాశాల వైద్యులు సనత్‌రోషన్, సత్యకిరణ్, వాగ్దేవి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస రెడ్డి, హెచ్ఓడీలు వెంకటేశ్వర్లు, శ్రవణ్ కుమార్, కుమారస్వామి, మహేష్ పాల్గొన్నారు.

### గుర్తు తెలియని వ్యక్తి మృతి

వరంగల్ చౌరస్తా: వరంగల్ ఆర్టీసీ బస్‌స్టేషన్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి బుధవారం మృతి చెందాడు. కొద్ది రోజులుగా భిక్షాటన చేస్తున్న వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందినట్లు ఇంతేజార్‌గంజ్ పోలీసులు తెలిపారు. 60 – 65 ఏళ్ల వయస్సు గల వృద్ధుడి మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎంలో భద్రపర్చామని, వివరాలకు 87126 85007 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

నగర వ్యాప్తంగా వివిధ పేర్లతో పలు పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. సెప్టెంబర్ 17 విశిష్టతను గుర్తుచేసుకున్నారు. - సాక్షి నెట్‌వర్క్



కుడా కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, పక్కన వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్, తదితరులు



జిల్లా కాంగ్రెస్ భవన్‌లో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



కేయూ పరిపాలన భవనంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, అధ్యాపకులు



టీఎస్ఎస్పీలో వల్లభ్‌భాయ్ పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి



పీటీసీలో జాతీయ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ, అధికారులు



వందనం చేస్తున్న బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, నాయకులు



రంగశాయిపేటలో నివాళులర్పిస్తున్న ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు



పోచమ్మమైదాన్‌లో నిరసన తెలుపుతున్న సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు



బీసీ భవన్‌లో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేస్తున్న ఆర్గనైజేషన్ ఆఫ్ బీసీ చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, బీసీ నాయకులు



మడికొండ పోలీసు స్టేషన్‌లో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న ఇన్‌స్పెక్టర్ కిషన్, తదితరులు




న్యూశాయంపేటలో సీపీఎం నాయకులు

# వైభవంగా విశ్వకర్మ జయంతి



మడికొండ: మహాయజ్ఞంలో పాల్గొన్న విశ్వకర్మలు



సోమిడిలో పూజలు చేస్తున్న భక్తులు



నిట్ వద్ద వేడుకల్లో నాయకులు

మడికొండ: మడికొండలో శ్రీజగత్ మహామునీశ్వర విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా శ్రీవిరాట్ విశ్వకర్మ మహాయజ్ఞాన్ని బుధవారం నిర్వహించారు. వేణుగోపాలస్వామి వద్ద కమ్యూనిటీ హాల్‌లో జెండా ఆవిష్కరణ అనంతరం పూజారి బండ్లోజు దేవేంద్రచారి మంత్రోచ్చరణల మధ్య మహాయజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఉద్దండి చంద్రమూర్తి, అధ్యక్షుడు కదార్ల పూర్ణచందర్, ఉపాధ్యక్షుడు దుప్పెల్లి విక్రమ్, ప్రధాన కార్యదర్శి కందుకూరి బాలరాజు, కోశాధికారి పత్తిపాక ఉపేంద్రచారి, సహాయ కార్యదర్శి రంగు రాజేశ్వర్‌రావు, కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, సారంగం, పరమేశ్వర చారి, కదార్ల సతీష్‌కుమార్, నరేందర్, సత్యనారాయణ, రాఘవచారి, శ్రీకాంత్, బేరింగ్ రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**హసన్‌పర్తిలో..**

హసన్‌పర్తి: విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను గోపాలపురంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవగ్రహ, గణపతి పూజ, యజ్ఞ మహోత్సవం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో జరిపించారు. శ్రీవిరాట్ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చలకుర్తి ఉపేంద్రచారి, ప్రధాన కార్యదర్శి భద్రయ్యాచారి, సభ్యులు బాలాజీ భద్రయ్యాచారి, వనపర్తి శ్రీనివాసాచారి, తాటికొండ శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

**కాజీపేట సోమిడిలో..**

కాజీపేట: సోమిడిలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ పరపతి సంఘం సభ్యులు 15 హోమ కుండలీయలతో యజ్ఞాన్ని జరిపించారు. మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్‌భాస్కర్ హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం భక్తులకు నిర్వాహకులు మహాన్నదానం చేశారు. కల్వచర్ల రాంమోహన్, శృంగరపు భిక్షపతి ఆధ్వర్యంలో 51 విశ్వబ్రాహ్మణ జంటలు యజ్ఞంలో పాల్గొన్నారు.

**నిట్ ఎదుట..**

కాజీపేట అర్బన్: బీఎంఎస్ ఆధ్వర్యంలో విశ్వకర్మ 70వ జయంతి వేడుకలను నిట్ వరంగల్ క్యాంపస్ మెయిన్ గేట్ ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు హాజరై జెండాను ఆవిష్కరించారు. మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం, బీఎంఎస్ స్టేట్ కన్వీనర్ గాదె మహేందర్, కరుణాకర్, మల్లేషం, కార్తీక్, విజయ, కవిత, కళావతి, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకత వెలికి తీసేందుకు దోహదం



వర్క్‌షాప్‌లో ఎస్ఎం.రెడ్డి, రాంరెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రమౌళి, అధ్యాపకులు

విద్యారణ్యపురి: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మక, ప్రతిభను వెలికి తీసేందుకు వర్క్‌షాప్‌లు దోహదపడుతాయని కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్ఎం.రెడ్డి, ఎస్.రాంరెడ్డి అన్నారు. అంతర్జాతీయ సూక్ష్మజీవుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని ప్రభుత్వ పింగిళి మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో వారు మాట్లాడారు. ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణలో సూక్ష్మజీవుల పాత్రపై అవగాహన కల్పించారు. పోస్టర్ల ప్రజెంటేషన్, ప్రోబయోటిక్ రెసిపీలు, మైక్రోబ్ ఎస్కేప్ రూమ్ వంటి కార్యక్రమాలు నిర్వహించి విజేతలైన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి, మైక్రో బయాలజీ విభాగం అధిపతి డాక్టర్ రేణుక, వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

### అమరవీరులకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న మంత్రి సురేఖ, కలెక్టర్ సత్యశారద

ఖిలా వరంగల్: పడమరకోట జంక్షన్‌లోని అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. అమరవీరులకు నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సత్యశారద, సీపీ సన్‌ప్రీత్ సింగ్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, డీసీపీలు సలీమా, ఏఎస్పీ శుభం నివాళులర్పించారు. తహసీల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్, ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు గోపాల నవీన్‌రాజు, మీసాల ప్రకాశ్ పాల్గొన్నారు.

### నేడు 'రాము' సంస్మరణ సభ

హన్మకొండ చౌరస్తా: తెలంగాణ జన వేదిక కన్వీనర్ తక్కళ్లపెల్లి వెంకటరామ నర్సింహరావు (రాము) సంస్మరణ సభను హనుమకొండ పింజర్లవీధిలోని రాజరాజ నరేంద్ర భాషా నిలయంలో గురువారం నిర్వహించనున్నట్లు వేదిక బాధ్యుడు మార్నేని ఉదయభానురావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4గంటలకు నిర్వహించనున్న సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

# అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

న్యూశాయంపేట: అపరిచితులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏనుమాముల పోలీసు ఇన్‌స్పెక్టర్ సురేష్ అన్నారు. ఏనుమాముల పోలీస్‌స్టేషన్‌లో ఆన్‌లైన్ చైల్డ్ సెక్సువల్ ఎక్స్‌ప్లటేషన్‌పై బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా బాలల సంక్షేమ సమితి (సీడబ్ల్యూసీ)సభ్యుడు డాక్టర్ పనికి సుధాకర్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ప్రపంచ వ్యాప్తంగా జరుగుతోందని చెప్పారు. సోషల్ మీడియా ద్వారా ఏఐని ఉపయోగించి పోలీసులమని, బ్యాంక్ మేనేజర్లమని ఎవరైనా కాల్ చేస్తే స్పందించవద్దని సూచించారు. తమ వివరాలు ఎవరికీ చెప్పొద్దని హెచ్చరించారు. సైబర్ మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సమితి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్, ఎస్సై రాజు, శ్రీకాంత్, స్వప్న, రూప పాల్గొన్నారు.

# ద్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి



ప్రతిజ్ఞ చేయిస్తున్న అధ్యాపకులు

హసన్‌పర్తి: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సమష్టిగా కృషి చేయాలని కేయూ పాలక మండలి సభ్యురాలు, నార్కొటిక్స్ విభాగం యాంటీ డ్రగ్స్ కమిటీ సభ్యురాలు డాక్టర్ అనితారెడ్డి సూచించారు. కిట్స్ కళాశాలలో యాంటీ డ్రగ్స్‌పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రగ్స్ విక్రయించినా, కొనుగోలు చేసినా నేరంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. డ్రగ్స్ బారినపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. విద్యార్థులను డ్రగ్స్ విక్రయదారులు పావులా వాడుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. సదస్సులో కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి, కేయూ సీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ప్రొఫెసర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలు జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సంపత్

వరంగల్ చౌరస్తా: వరంగల్ కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరగనున్న వేడుకలను జయప్రదం చేయాలని అధ్యక్షుడు దూపం సంపత్ కోరారు. వరంగల్ కాశిబుగ్గ ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో దసరా ఉత్సవ సమితి కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 37 ఏళ్లుగా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్లపల్లి రాజకుమార్, కన్వీనర్ బయ్య స్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్, 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత, ప్రతినిధులు గుత్తికొండ నవీన్, గోరంటల మనోహర్, దుబ్బ శ్రీనివాస్, వేముల నాగరాజు, దాసరి రాజేష్, కూచన రవీందర్, ములుక సురేష్, గణిపాక సుధాకర్, క్యాతం రవీందర్, కంచ సంపత్, మార్తాంజనేయులు, రాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



క్రీడాపోటీల్లో పాల్గొన్న క్రీడాకారులతో ఎంఈఓ

విద్యారణ్యపురి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని హనుమకొండ మండల విద్యాశాఖాధికారి నెహ్రూనాయక్ సూచించారు. 69వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి ఎంపిక క్రీడోత్సవాలను హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయని చెప్పారు. నివేదికను ఎస్‌జీఎఫ్ మండల సెక్రటరీ కరుణాకర్ సమర్పించారు. హైస్కూల్ హెచ్ఎం జగన్మాథం, అసోసియేట్ ప్రెసిడెంట్ సుధాకర్, పార్థసారధి, కార్యదర్శి మల్లారెడ్డి, పీడీలు శ్రీధర్‌రావు, వెంకటేశ్వర్లు, మనోహర్, రాణి, శోభ, సరళ పాల్గొన్నారు.

# వితంతువులకు అండగా 'బాలవికాస'



మాట్లాడుతున్న బాలథెరిస్సా జింగ్రాస్

కాజీపేట రూరల్: వితంతువుల కుటుంబాలకు బాలవికాస అండగా ఉంటూ, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, 28 ఏళ్లుగా పేదలకు సేవలందిస్తోందని బాలవికాస వ్యవస్థాపకురాలు బాలథెరిస్సా జింగ్రాస్ తెలిపారు. కాజీపేట ఫాతిమానగర్ బాలవికాసలో బుధవారం వితంతువులు, వారి పిల్లలకు జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత, బ్యాగులు, పుస్తకాలు, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలథెరిస్సా జింగ్రాస్ మాట్లాడుతూ సోపార్ సంస్థ కెనడా దాతల ద్వారా రూ.12 లక్షలతో 80 మంది యువ వితంతువులు, వారి 190 మంది పిల్లలకు చేయూతనందించినట్లు వివరించారు. కార్యక్రమంలో జన వికాస ప్రెసిడెంట్ లూర్దురెడ్డి, మహిళా అభివృద్ధి పథకం పోగ్రాం మేనేజర్ లత, వితంతు వివక్ష మేనేజర్ మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా

### మెనూ పాటించాలి



కాజీపేట అర్బన్: మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఎంఈఓ మనోజ్‌కుమార్ సూచించారు. కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టెల పొయ్యికి స్వస్తి పలికి గ్యాస్ స్టౌవ్‌పై భోజనం తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చుంచు కాల లింగారావు, ఉపాధ్యాయులు జమీలాబేగం, సుభద్ర, వంట నిర్వాహకురాలు లలిత, ఫాతిమా బేగం తదితరులు పాల్గొన్నారు.

**ఈ – శ్రమ్‌కార్డుల నమోదు కేంద్రం ప్రారంభం**

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ విష్ణుపురి కాలనీలోని ట్రిబుల్ ఎస్ కాంప్లెక్స్ ఆవరణలో ఈ – శ్రమ్ కార్డు నమోదు కేంద్రాన్ని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వినోద బుధవారం ప్రారంభించారు. ఐఎస్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ యమడాల అనుకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ – శ్రమ్ కార్డు నమోదు ప్రక్రియను ప్రారంభించి లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వినోద మాట్లాడుతూ కార్డుదారులు ఏదైనా ప్రమాదం జరిగి మృతి చెందినా, గాయపడినా బాధిత కుటుంబాలకు రూ.2 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గబ్బెట ఐలేష్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు అస్గర్, ఇప్ప శ్రీకాంత్, భాగ్య, అహ్మద్, కీర్తి సురేష్, తిరుపతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు**

కేయూ క్యాంపస్: విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తీసుకుంటామని, మాదక ద్రవ్యాల బారిన పడొద్దని కాకతీయ యూనివర్సిటీ ఎస్సై శ్రీకాంత్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీలోని కోఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్, మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై బుధవారం అవగాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమణ, అధ్యాపకులు సత్యశివప్రసాద్, దయాకర్, శ్రీధర్, ఆర్‌డీ.ప్రసాద్, అమరేందర్, ప్రియాంక పాల్గొన్నారు.

**పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి**

కాజీపేట: ఉపాధ్యాయులకు న్యాయంగా రావాల్సిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మంజూరు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవీందర్ రాజు డిమాండ్ చేశారు. కాజీపేట బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో యూనియన్ మండల నాయకుడు బోయిని నర్సయ్య పదవీ విరమణ సన్మాన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను జిల్లా, మండల కమిటీల ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చుంచుల లింగారావు, జిల్లా మాజీ అధ్యక్షుడు ఎం.సదాశివరెడ్డి, వి.రాజేంద్ర ప్రసాద్, విఠల్ రెడ్డి పాల్గొన్నారు.

**పార్కింగ్ స్థలం ఏర్పాటుకు సహకరించాలి**

హన్మకొండ: ఆర్టీసీ అద్దె బస్సులకు పార్కింగ్ స్థలం ఏర్పాటుకు సహకరించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని అద్దె బస్సుల యజమానులు కోరారు. ఈ మేరకు ఆయనను అద్దె బస్సుల యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు లక్కం ప్రభాకర్, వరంగల్ రీజియన్ అధ్యక్షుడు మారిపల్లి రాంరెడ్డి, అద్దె బస్సుల యజమానులు బుధవారం కలిసి హనుమకొండ బాలసముద్రంలోని కుడా స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రం అందజేశారు.

**మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం**

హన్మకొండ కల్చరల్: ఈ నెల 22 నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకు జరగనున్న పద్మాక్షి శరన్నవరాత్రి మహోత్సవాలకు హాజరు కావాలని దేవాలయ వేద పండితుడు నాగిళ్ల షణ్ముఖ పద్మనాభ అవధాని కోరారు. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖకు బుధవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు నీలారపు రాజ్‌కుమార్, మల్లా ప్రగడ పవణ్‌శర్మ తదితరులు ఉన్నారు.

**దేవీ శరన్నవరాత్రులకు రండి**

వరంగల్ చౌరస్తా: వరంగల్ ఓసిటీ కనకదుర్గ దేవాలయంలో ఈ నెల 22 నుంచి ప్రారంభం కానున్న దసరా దేవీ శరన్నరాత్రుల ఉత్సవాలకు హాజరు కావాలని ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను బుధవారం ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు మీసాల ప్రకాశ్, గోపాల నవీన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



రక్తదాతలకు సర్టిఫికెట్లు అందిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, మాజీ అధ్యక్షురాలు రావు పద్మ



వరంగల్ కెమిస్ట్ భవన్‌లో రక్తదాతకు సర్టిఫికెట్ అందజేస్తున్న బీజేపీ నాయకులు



కాజీపేట చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్లో చిన్నారులతో బీజేపీ కార్యకర్తలు